క్లుప్తంగా

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గూడెంకొత్తవీధి: జీకేవీధి, దారకొండ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు సరఫరాను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ అప్పారావు, చింతపల్లి ఏఈ వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనులు కారణంగా ఈ అసౌకర్యం కలుగుతుందన్నారు.

సదానంద సరస్వతి స్వామిజీ జయంతికి ఏర్పాట్లు

అడ్డతీగల: పూజ్య గురుదేవులు సదానంద సరస్వతి స్వామిజీ జయంతి పర్వదినాన వచ్చే నెల 6న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పవనగిరి క్షేత్రంలో విశేష కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు పవనగిరి వ్యవస్థాపకుడు తణుకు వెంకటరామయ్య తెలిపారు. ఆరోజు ఉదయం 8 గంటలకు స్వామిజీ దివ్య పాదుకలకు పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం స్వామి వారి రజత పాదుకలను చిత్రపటాన్ని పల్లకిలో ఊరేగిస్తామన్నారు. కోలాటం బృందంతో దేవహింస నృత్యం, పరింతడక భజన సమాజ బృందం వివిధ సత్సంగం బృందాలతో భక్తి గీతాల ఆలాపన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

పొగ రహిత పొయ్యిల పంపిణీ



పొయ్యిలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ

చింతపల్లి: క్రాఫ్ జోన్ ఆగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బెన్నవరం పంచాయతీ పోతురాజుగుమ్మలలో 200 మంది గిరిజన మహిళలకు పొగ రహిత పొయ్యిల ఉచితంగా పంపిణీ చేశామని సర్పంచ్ బచ్చలి సన్యాసమ్మ తెలిపారు. తక్కువ కట్టెలతో వంట చేసే విధంగా వీటిని కంపెనీ తయారు చేసిందన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర భారంగా మారిన నేపథ్యంలో పేదలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆ సంస్థ ఎండీ సాయిబాబా పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం



టోర్నీ ప్రారంభిస్తున్న నేచర్ సంస్థ ప్రతినిధులు

డుంబ్రిగుడ: నేచర్ క్రియాశీల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నేచర్ వికాస్ బాలరాజు సహకారంతో సాగర పంచాయతీలో మంగళవారం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది. యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గౌరీపట్నాయక్, సంతోష్, సింహాచలం పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

మారేడుమిల్లి: మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్టు ఎంపీపీ సార్ల లలితకుమారి తెలిపారు. మండలంలోని పందిరిమామిడి కోట గ్రామంలో రూ.17 లక్షలతో నూతనంగా నిర్మించే తాగునీటి పథకం పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. వైస్ ఎంపీపీ ఎల్.రవికుమార్, కోఆప్షన్ సభ్యుడు గురుగు ధర్మరాజు, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, మండల యూత్ నాయకుడు గొర్లె అనీల్ ప్రసాద్(బాబి), సార్ల లింగారెడ్డి పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యుడికి పరామర్శ



పరామర్శిస్తున్న వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, పార్టీ నాయకులు

అరకులోయ రూరల్: ఎంపీటీసీ సభ్యుడు సత్రుగున్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, కో–ఆప్షన్ సభ్యుడు రహీంతుల్లా, ఎంపీటీసీ సభ్యుడు ఎల్.బి భీమరాజులు మంగళవారం పెదలబుడు పంచాయతీ డొలిగుడలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.



పాడేరు రూరల్: సూకురుపుట్టులో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు



జి.మాడుగులలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి బాలరాజు, జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



చింతపల్లి రూరల్: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నాయకులు

నాలుగేళ్లు.. ఎన్నో మేళ్లు

- ద్విగ్విజయంగా నాలుగేళ్ల పాలన పూర్తి
- గ్రామగ్రామాన వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు
- కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టిన ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, ప్రజాప్రతినిధులు

ఏ గ్రామానికి వెళ్లినా.. ఏ ఇంటి తలుపు తట్టినా సంక్షేమ పథకం అందలేదని మాటే లేదు. కరోనా కష్టకాలంలోనూ ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపలేదు. ఎన్నికల మేనిఫెస్టోతోపాటు ఇవ్వని హామీలను 98 శాతం నెరవేర్చిన ఏకైక సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీర్తి పొందారు. సచివాలయ, వలంటీరు వ్యవస్థతో ప్రజల ముంగిటకే పాలన తీసుకొచ్చి సరికొత్త అధ్యాయానికి నాంది పలికారు. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామగ్రామాన వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి.

పాడేరు రూరల్: రాష్ట్ర చరిత్రలో 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 151 సీట్లతో సాధించిన ఘన విజయం ఓ మైలురాయి అని, దీన్ని ఏ పార్టీ అందుకోలేదని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు తెలిపారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని డి.గొందూరు పంచాయతీ సూకురుపుట్టు గ్రామంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు, అభిమానులకు పంచి పెట్టారు. సీఎం జగన్ తన నాలుగేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని అనేక హామీలు నెరవేర్చారన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రధానంగా గిరిజన సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ధామనపల్లి ఎంపీటీసీ సభ్యుడు భీమరాజు, వైఎస్సార్‌సీపీ మాజీ మండలాధ్యక్షుడు కూడా సింహాచలం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పాంగి నవీన్, నాయకులు వంతాల త్రినాథరావు, లక్ష్మయ్య, సుబ్బారావు, మనోజ్, విశ్వేష్ పాల్గొన్నారు.



దేవీపట్నం: ఇందుకూరుపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద సంబరాలు జరుపుకుంటున్న పార్టీ శ్రేణులు

జి.మాడుగుల: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతకం చేసి నాలుగేళ్లు పూర్తి చేసి ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించారని మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీ ఎం. విజయకుమారి, సర్పంచ్ కిముడు రాంబాబు, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మణ్, మండల నాయకులు కురుడే వలసయ్య, బాలన్న, కృష్ణారావు, వరహాలనాయుడు, శ్రీను, శంకర్, బాలయ్యపడాల్ పాల్గొన్నారు

దేవీపట్నం: ఇందుకూరుపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. థ్యాంక్యూ సీఎం జగన్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ నాయకులు శిరశం పెద్దబ్బాయిదొర, కారం కృష్ణబాబు, కోసు లక్ష్మణ్, గొర్రిల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: పార్టీ నాయకులతో కలిసి వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు మంగళవారం డుంబ్రిగుడలో కేక్ కట్ చేశారు. సర్పంచ్‌లు వెంకటరావు, నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, బాక సింహాచలం, సచివాలయ కన్వీనర్ గణపతి, మల్లేష్, దాసు, తుమ్‌నాథ్ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మరో ముప్పై ఏళ్లపాటు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అధికారంలో ఉంటారని ఎంపీపీ బోయినకుమారి అన్నారు. జీకేవీధిలో పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పంచాయతీ కార్యాలయంలో కేకు కోసి సంబరాలు జరిపారు. సర్పంచ్‌లు రామకృష్ణ, నాయకులు అరుణ్, అంజి, ఆనంద్, దేముడు, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి రూరల్: స్థానిక వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తమదే అన్నారు. సర్పంచ్ దురియా పుష్పలత, పార్టీ మండలాధ్యక్షుడు మోరి రవి, ఎంపీటీసీ జయలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ పాల్గొన్నారు.



డుంబ్రిగుడలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



జీకేవీధిలో కేక్ కోస్తున్న ఎంపీపీ కుమారి, సర్పంచ్ సుభద్ర, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు



గూడెంకొత్తవీధిలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



పాడేరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సాక్షి,పాడేరు : పాడేరులోని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ కూంతురు కనకాలమ్మ,పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు,మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్నదొరలు కేకు కట్ చేశారు.మోదకొండమ్మతల్లి ఆలయ ప్రాంగణంలోని సాధువులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బసవన్నదొర, సీతమ్మ, ఎంపీటీసీలు చల్లా చిట్టమ్మ,రామకృష్ణపాత్రుడు,నరసింహమూర్తి,యువజన విభాగం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొట్టగుల్లి కొండాజీ,నాగేంద్ర,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లకే రామసత్యవతి,పార్టీ నాయకులు కోడా సుశీల,దశమూర్తి,కన్నాపాత్రుడు,బొనంగి రమణ.నగేష్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత పోయిపల్లి

పెదబయలు: మోదకొండమ్మ ఉత్సవాల సందర్భంగా పెదబయలు ఆర్‌జీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో పోయిపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు జరిగిన పోటీల్లో పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలతోపాటు ఒడిశా నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. విజేత జట్టుకు రూ.30 వేలు, ట్రోఫీని స్వర్గీయ సాగేని కామరాజు మాస్టారు జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కమల్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన పెదబయలు ఆర్‌జీఎస్ జట్టుకు అరడకోటకు చెందిన స్వర్గీయ కూడ జవహర్ జ్ఞాపకార్థంగా వెంకటరమణ కుటుంబ సభ్యులు రూ.15 వేలు, ట్రోఫీని అందించారు. తృతీయ స్థానంలో నిలిచిన చిట్రాయిపుట్టు రవి ఎలివేషన్స్ జట్టుకు ట్రోఫీని సబడ జశ్విత అందజేశారు. కార్యక్రమంలో కూడ వెంకటరమణ, విలేకరి లంకా, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, గండేరు జీవన్‌కుమార్, కమల్, నాయుడు పాల్గొన్నారు.



విజేత పోయిపల్లి జట్టుకు ట్రోఫీ, నగదు అందిస్తున్న స్పాన్సర్స్, ఉత్సవ కమిటీ

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు: గతంలో మాదిరిగా పథకాల అమలులో వివక్ష లేదని, లబ్ధిదారు అర్హతే ప్రామాణికంగా వర్తింపజేస్తున్నామని పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం సాయంత్రం పెదమాకవరం, కత్తిరాలలొద్ది గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె గ్రామంలో ప్రతి గడపను సందర్శించారు. మొత్తం 196 గడపలను తిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పండుటాకుల కష్టాలను గుర్తించిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువలోనే అనేక రకాల సేవలు అందిస్తుందన్నారు. దీని మూలంగా ప్రతీ పనికి మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. నాలుగేళ్లలో జనరంజకమైన పాలన అందించామన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని ఒకే స్థాయిలో తీసుకెళ్లామన్నారు. గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రూ.500 కోట్లతో పాడేరులో వైద్య కళాశాలను నిర్మిస్తున్నామన్నారు. ప్రతీ సచివాలయం పరిధిలో వైఎస్సార్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి అక్కడే కొన్ని రకాల పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. దీని మూలంగా పట్టణ ఆస్పత్రులకు వెళ్లాల్సి అవసరం లేదన్నారు. నాడు – నేడులో పాఠశాలలను, ఆస్పత్రులను, అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ నూకరాజు, వైస్ ఎంపీపీలు అంబటి నూకాలు, అప్పన వెంకటరమణ, కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, సీనియర్ నేత సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు జల్లి బాబులు, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి, ప్రచార కమిటీ నేత దోని బాబ్జీ, ఏఎంసీ చైర్మన్ జె. రాజులమ్మ, ఎంపీటీసీలు మల్లేశ్వరి, అప్పారావు, మహిళ విభాగం నేత సావిత్రి, మండల కన్వీనర్ సుధాకర్ పాల్గొన్నారు.



బ్రోచర్‌ను కత్తిరాలలొద్ది గ్రామస్తులకు ఇస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చిన్నారులకు హైజినిక్ కిట్ల పంపిణీ

అనంతగిరి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనంతగిరి మండలంలో తన సేవలను విస్తృత పరుస్తోంది. రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పూలుగూడ గ్రామంలో చిన్నారులకు హైజినిక్ కిట్లను పంపిణీ చేశారు. పేదల కోసం తమ సేవలను మరింతగా కొనసాగిస్తామని రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు లోహితాస్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యురాలు జయలక్ష్మి పాల్గొన్నారు.



చిన్నారులకు హైజినిక్ కిట్లను అందజేస్తున్న డాక్టర్ అపర్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

అలరించిన పాటల పోటీలు



పాటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డుంబ్రిగుడ: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథపాలకురాలు శెట్టి సునీత ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు పాటలు పాడి అలరించారు.



విజ్ఞాన శిబిరంలో చిన్నారులు

గంగవరం: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని గ్రంథపాలకురాలు గంగాభవానీ తెలిపారు. ఈ శిబిరంలో పిల్లలకు చిత్రలేఖనం, యోగా, ఆటల పాటలు, పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

విష్ణు సహస్రనామ పారాయణ శిక్షణ తరగతులు

అనకాపల్లిటౌన్ : దేమునిగుమ్మం వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం నుంచి జూన్ 8వ తేదీ వరకూ అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని వారి ఆధ్వర్యంలో ఉచిత విష్ణు సహస్ర నామ పారాయణ శిక్షణ తరగతులు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకూ నిర్వహిస్తున్నట్టు వాగ్గేయ వరదాయిని ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధి కేశవరపు గోదాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రోగులకు ఉచిత ఆయుర్వేద చికిత్సలు



ఆయుర్వేదంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రేమానంద్

అనకాపల్లి టౌన్ : ఆయుర్వేదలో వివిధ రకాలైన వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్నట్లు విశ్వ ఆయుర్వేద పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ప్రేమానంద్ అన్నారు. మండలంలో కోడూరు గ్రామంలో పరిషత్, ఆరోగ్య ధాత్రి ఆయుర్వేద పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు విద్యార్థులకు ఆయుర్వేద కౌశలం ఆవాస కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు. వైద్య అనుభవ జ్ఞానం అందించడానికి దేశం నలుమూలలా నుంచి అనుభవజ్ఞులైన వైద్యులు విచ్చేశారన్నారు. శిక్షణలో భాగంగా ఎంతోమంది రోగులకు ఉచితంగా ఆయుర్వేద పంచకర్మ చికిత్సలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సింహాచలం నాయుడు, సురేష్, మాధవరావు చౌదరి, కోటేశ్వరరావు, సుందరరాజు పెరుమాళ్, పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ వ్యవస్థాపక దినోత్సవం

చింతపల్లి రూరల్: స్థానిక ప్రాంతీయ పరిశోధన స్థానం, హెచ్ఎన్‌టీసీ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజులమ్మ, పట్టాలనాయుడు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: కార్మికుల హక్కులు, చట్టాల రక్షణ కోసం సీఐటీయూ రాజీలేని పోరాటాలు చేస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ దేశ వ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. భవిష్యత్‌లో తమ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తుందన్నారు. నాయకకుడు రమణ, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

క్రీడా మైదానం లేక..

- ఖాళీ స్థలాల్లో విద్యార్థుల ఆటలు

అనంతగిరి: మండల కేంద్రంలో క్రీడా మైదానం లేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి సెలవులు నేపథ్యంలో గ్రామానికి చేరుకున్నారు. వీరికి ఆట స్థలం లేకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న హరిత రెస్టారెంట్ వద్ద స్థలాన్ని ఆట స్థలంగా చేసుకుని క్రికెట్‌ను ఆడుకుంటున్నారు. గతంలోని ములియగుడ వద్ద క్రీడా మైదానానికి స్థలం కేటాయించినట్లుగా అధికారులు ప్రకటనలు చేశారు తప్ప ఆచరణలో నోచుకోలేదు. ఇప్పటికైనా క్రీడా మైదానానికి స్థలం కేటాయించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.



హరిత రెస్టారెంట్ వద్ద ఆడుకుంటున్న విద్యార్థులు

సూర్యదేవుని సన్నిధిలో ఆధ్యాత్మిక వేడుకలు

- త్రిదండి చినజియ్యర్‌స్వామి రాక
- జూన్ 3న మహాలక్ష్మి సమేత వైకుంఠ నారాయణుల విగ్రహావిష్కరణ

అనకాపల్లిటౌన్ : రెండో అరసవిల్లిగా ప్రసిద్ధి గాంచిన గ్రేటర్ విశాఖ విలీన గ్రామమైన రాజుపాలెం సూర్యనారాయణస్వామి ఆలయం ఆధ్యాత్మిక వేడుకలకు ముస్తాబైంది. ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 3వతేదీ వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల బాబూరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరమహంస పరివ్రాజకాచార్య పద్మభూషణ్ అవార్డు గ్రహీత త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజియ్యర్‌స్వామి చేతుల మీదుగా జరగనున్న ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జూన్ 3న 22 అడుగుల మహాలక్ష్మి సమేత వైకుంఠ నారాయణ స్వామి విగ్రహావిష్కరణ, వేంకటేశ్వరస్వామి లక్ష్మీనారాయణుల పాలరాతి విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవాలు జరగనున్నాయి. అవంతి ఆనంద నిలయం, శ్రీ పాలూరి సూర్యప్రకాశరావు ఫంక్షన్‌హాలు ప్రారంభం, స్వామివారి అనుగ్రహబాషణ, భారీ అన్నసమారాధన వంటి కార్యక్రమాలు జరగనున్నాయి. బుధవారం సాయంత్రం విశ్వేక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, గురువారం ఉదయం యాగశాలపూజ, శోభాయాత్ర, అంకురారోపణం, అగ్నిప్రతిష్టాపన, చక్రాబ్జమండల రచన, హారతి తీర్థగోష్ఠి, సాయంత్రం యోగీశ్వర మండల ఆరాధన, మూర్తికుంభ ఆవాహన, గురుడపర ఆవాహన, జలాధివాసం, సుదర్శన, లక్ష్మీనారాయణ మూలమంత్ర హోమం కార్యక్రమాలు జరగనున్నాయి. శుక్రవారం ఉదయం జలాది ఉద్ధరణ, స్నపతి తిరుమంజనం, క్షీరాదివాసం, నిత్యహోమం, ధ్వజారోహణం, అష్ట దిక్పాలక ఆవాహన, తీర్థగోష్ఠి, సాయంత్రం హోమాలు నేత్రపర్వంగా జరగనున్నాయి.



ధ్వజస్తంభం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఫంక్షన్ హాలు